# విమర్శలు — విశేషాలు

**అఖిలఆసియా మహాసభ.**

మహాసభ తొమ్మిది దినాలు జయప్రదంగా జరిగి ముగిసింది. ఈసభ మనదేశంలో జరగడం, నెహ్రూ పండితుడు అధ్యక్షుడుకావడం మనం గర్వించాల్సిన విషయాలు. ముస్లింరాజ్యాలనుండికూడ ప్రతినిధులు ఈఉత్సవంలో పాల్గొంటే జిన్నాఅనుచరులు పాల్గొనకుండకపోగా ఈసభజరిగేందుకు ఇదిసమయం కాదని చెప్పడం అతిశోచనీయం. గాంధీమహాత్ముని ఈమహాసభఆహ్వానించిఅమహాసందేశాన్ని స్వీకరించింది. 'నీవు భారతాత్మవు, ఆసియాజ్యోతివి. ప్రపంచమహాపురుషుడవు' అని పేర్కొన్నారు చీనా ప్రతినిధి కాహూచీన. అహింస సత్యసాధాలను విశ్వం చేడానికి సర్వవిధాల ప్రయత్నించండి; ప్రపంచమంతాఒక్కటే అను పరమసత్యాన్ని జ్ఞాపకంచేస్తూ ప్రబోధించారు గాంధీజీ.

ఆర్థికంగా, సాంఘికంగా ఎలా అభివృద్ధినొందడం, సంబంధబాంధవ్యాలు యెలా పెంపొందడం, సామ్రాజ్యవాద పిశాచాన్నుంచి ఎలా తప్పించుకోవడం, స్వాతంత్ర్యసిద్ధికి ఒకరికొకరు సాయంచేసుకొంటూ ఏవిధంగా సామ్రాజ్యవాదపాలనతో పోరాడడం అని చర్చించుకున్నారు మహాసభవారు. మహాసభ కమిటీలుగావిర్పడి పెక్కునివేదికలు తయారుచేసింది. అవన్నీ సభలో ఆమోదించబడ్డాయి. ఆసియా రాజ్యాలకు ప్రపంచరాజ్యసభలో సభ్యత్వం ఇప్పించేందుకు చీనా - ఇండియాలు వాగ్దానంచేయడం గమనార్హం. కష్టజీవుల జీవితప్రమాణాన్ని హెచ్చించాలని, సాంఘిక సేవలన్నీ ప్రభుత్వం నిర్వహించాలని, నిర్బంధవిద్యావిధానం అమలుజరగాలని. అన్నిదేశాల్లో అందరికీ సమాన పౌరసత్వాలుండాలని తీర్మానించుకొని వీటిని స్వప్నవృత్తాంతాలుగా భావించక సత్యవృత్తాంతాలుగా గణించడానికి అందరూ అతిచేతిలో చెయ్యివేసుకొన్నారు. మానవజాతిలో సగపాలుకుపైనగల ప్రజలు అమాయకత్వంలో, అంధకారంలో, దరిద్రంలో, దాస్యంలో ఏకారణంతో పడివుండడం అని మహాసభ బాగా తెలిసికొంది. సర్వదేశ ప్రతినిధులు ఒకరినొకరు కలుసుకోవడం, పూర్వచరిత్రను జ్ఞప్తికితెచ్చుకోవడం. ప్రపంచం అంతా శాంతి భద్రతలతో తులదూగి ఏకకుటుంబం అగుటే తన ముఖ్యాశయమని ప్రపంచానికి వెల్లడించడం, ఆసియాప్రజల దాస్యవిముక్తే అంతర్జాతీయ శాంతికిమార్గం అని ప్రకటించింది మహాసభ.

ఆసియాదేశాలన్నీ వీటిని కార్యరూపంగా ప్రకటించేడానికి, మనవిజ్ఞాన వికాసాలు అభివృద్ధినొంది అన్నివిధాల ముందడుగువేసి ఐక్యఆసియాను నిర్మించుకొనేడానికి ఆసియాదేశ ప్రజలందరు నడుములుబిగించి రంగంలో దూకాలి.

## క్రొత్తబావులకు సహాయం.

క్రొత్తబావుల త్రవ్వటకు ఒక్కొక్కదానికి రు 500 గ్రాంటు రాయలసీమలో ఇచ్చెదరని మిగతజిల్లాలకు రు 300 పైన యివ్వబడదని యిటీవల ప్రభుత్వం ప్రకటించింది. నెల్లూరుజిల్లాలో పూర్వకనుమలు అనుకొనివుండు వెంకటగిరితాలూకాలోనికొన్నిగ్రామములు, రాపూరుతాలూకాపూర్తిగా, ఆత్మకూరుతాలూకాలో పడమరభాగమున్ను, ఉదయగిరి, కవిగిరితాలూకాలుగూడ రాయలసీమకన్న రాతి ప్రదేశాలు. ఇంతేకాకుండా, యివన్నీ లోతుఎక్కువగ త్రవ్వవలసిన ప్రాంతాలుగాపున పై తాలూకాలకు రాయలసీమకిచ్చిన గ్రాంటు నే యిప్పించుటకు యీజిల్లా శాసనసభ్యులు, ఆర్థికమంత్రిగారు త్వరలో శాసనసభలో పైవిషయాలను చర్చించి రైతులకు యీ విషయంలో సహాయపడగోరెదను.

నంమోతు నరసారెడ్డి

## కొత్తయిల్లు విక్రయము

టవున్‌హాలుకుఎదుట, దండువారిపీధి. కరణాల సందులో నాతాలూకా నె 78 రు ఇంటిని విక్రయించబడును.

20 అంకణముల మిద్దెయున్నూ. 3 అంకణముల రేకుపసారాయున్నూ. యింటికి తగిన సందు, బావి, ఎలెక్ట్రిక్‌లైట్లు వున్నవి.

నె 78 రు
కర్ణాలవీధి
నెల్లూరు

వివరములకు :
కంది వరగన్నమొదలియార్

## శ్రీకస్తూరీదేవి విద్యాలయ వార్షికోత్సవం

(మొదటిపేజీకొరవ)

లకుకూడ అవి అత్యవసరమనియు హెచ్చరించిరి

సంస్థల అభివృద్ధినిగురించి మాటాడుచు వచ్చు యువ్వరకాలాం ప్రథమమున 4 లక్షలతో ఆరంభించబడి యిప్పుడు కోటిరూపాయల స్థితివరకు వచ్చి దొన్నత్యము బడయుచున్నదనియు అదేరీతిన యీ సంస్థకూడ అభివృద్ధి పొందవలయునని ఆశించిరి.

ఇటువంటి సంస్థలను పోషించవలసిన బాధ్యత మంత్రీయులదేయనియు, రాజా అన్నామలై చెట్టిగారు ఒక్కరే 40 లక్షల విరాళమిచ్చి చిదంబరం విశ్వవిద్యాలయము స్థాపించినారనియు, నెల్లూరు జిల్లా దానధర్మములకును, ధర్మదాతలకును, రాజపోషకులకును కొదువలేదనియు, భూరివిరాళముల నిచ్చి యీ విద్యాలయమును అన్నివిధముల వున్నతస్థితికి తెచ్చినయెడల విశ్వవిద్యాలయముగాచేసి దేశమునకు ఆదర్శప్రాయముగా వుండునట్లుచేయుటకు అవకాశములు వున్నవనియు సూచించిరి.

మంతరమున తగువిధిని ప్రోగుచేసి ప్రభుత్వము సహాయము కోరినయెడల తప్పక సహాయము చేయుననియు, ఆర్థికమంత్రి యీ మండలివానులేఅనియు, అవసరమైనయెడల తన శక్తికొలది సహాయమును చేయుటకు తాను సిద్ధముగానున్నానని యు పలికిరి.

వువన్యాసమువిమ్మట విద్యాలయబాలికలచే ప్రదర్శనములు జరుపబడినవి

(తక్కినవివరములు వచ్చేవారము.)

## ఇదే అదును! * *

నూతన గృహనిర్మాణమునకు
కావలసిన కర్రసామాను యుద్ధకారణంగా
యింతకాలము లభ్యము కాలేదు.
కాని నేడు

* మైసూరు టేకు
* బలహార్‌షాటేకు
* రోజువుడ్డు

బండ్లసామాను సరసమైన ధరలకు యిస్తాము.

**అక్కాన వెంకయ్య & సన్సు**
ట్రంకురోడ్డు — నెల్లూరు.

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
స్మాలు 47/1947.

వాదులు: చంగా రామదాసు వగైరా.
ప్రతివాది: నగరకంటి శ్రీరంగయ్య.

యీనెంబరున ప్రతివాది వాదులతో చేయుచూ వచ్చిన లావాదేవి లెక్క తాలూకుబాకీని రాబట్టుకొనుటకై దావా చేయబడి నోటీసు ప్రచురణ నిమిత్తం 15–4–47 దికి వాయిదా వేయబడియున్నది. గనుక యిందువిషయముగా ప్రతివాదికిగల ఆక్షేపణలు ఆరోజు ఉ. 10 గం. కోర్టులో తెల్పవలసినదిగా కోరడమైనది.

చుండి విశ్వనాథం. వాదుల వకీలు.

## In the Court of the District Judge of Chittoor

O. P. 16 of 47.

Between,

Kokku Narasimhulu,— Petitioner.

And

Koonaipalli Gurumoorthy and others — Respondents.

In the matter of the guardianship of Soothileti Lakshmamma aged 12 widow of Soothileti Chengiah of Koonaipalle near Pakala.

The petitioner has filed the petition to appoint a guardian for the minor and the same is posted to 15-4-47 for general notice. Anybody desiring to oppose the same may appear either in person or by pleader at 11 A. M. in Court on 15-4-47.

T. S. NARASIMHACHARI.
Vakil for Petitioner 9-4-47.

## కుష్ఠు ★ బొల్లి

వగయిరా మేహవచ్చలు, సెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు.　　బి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు).
గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా, (వయా) తణుకు.



# ★ తెలుసుకోండి ★

అమరజీవి

మద్రాసు ప్రధానమంత్రి శ్రీ ఓమందూరు రామస్వామి రెడ్డియార్ నీతిమంత్రాంగంలో ఏతోక తగిలించుకోని వారు. అంటే వీరికి పోట్లపూరి యూనివర్శిటీ డిగ్రీకూడ లేదన్నమాట.

* * *

మద్రాసురాష్ట్రంలో ఈసంవత్సరం 43 వేలకు పైగా స్కూల్‌ఫైనల్ పరీక్షకు విద్యార్థులు కూర్చొన్నారు. ఇది యిప్పటికి రికార్డుబ్రేకింగ్ నంబర్. విద్యాశాఖమంత్రి వీరిలోసగంమందికైనా కళాశాలల్లో సీట్లు దొరకగలిగేట్లు చేస్తారో లేక వీరిని అవిద్య పొందాలని విడువన్ఘంటాల్లా వదిలిపొమ్మంటారో!

* * *

తంతితపాలా శాఖకార్మికులు గత వర్షాయం దేశంలో అన్నిచోట్ల తమ కోర్కెలు నెరవేర్చుకొనుటకు సమ్మెసాగించారు. కాని, నెల్లూరుజిల్లా తంతితపాలా శాఖసంఘము, రావుసాహేబుల హయాములో సమ్మెమాటను మనకార్మికులు మనోవీధిలో ప్రవేశింపనీయలేదు. దీనికింకా రుజువేమయా?

* * *

నెల్లూరులో యిప్పటికి 15 దినాలు సర్కస్ వేసినారు. ఈరకం గబ్బుసర్కస్ ఇటీవల నెల్లూరికిరాలేదు. రెండుమూడు విశేషాలు దప్ప చెప్పుకోదగ్గదేమిలేదు. ఈసర్కసువారు యింకా ఓనమాల తరగతిలో వున్నారన్నమాట. ఉత్తరదేశపు సర్కసువాళ్లవద్ద వీళ్లు నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నోవున్నవి. అంతకూ ఇది 'అతమాశయాశం' సర్కసేగదా?

* * *

నెల్లూరు యునైటెడ్‌బస్సుసర్వీసు సర్వీసు-మేనేజరు కృష్ణారావుగారికి 1 వ తేది సాయంత్రం ఎ. సి. రెడ్డి పార్కువద్ద మర్దనంజరిగిందట. మోటారుకార్మికులకు సంబంధములేకనే యీపని జరిగిందంటారు. కార్మికుల సక్రమ కోర్కెలను అర్థంగనుకూ వారికి అన్యాయం జరుగుతుంటే ఇలాంటి మర్దనాలు అస్వాభావికాలు కావేమో అంటారు మనమిత్రుడు.

* * *

నెల్లూరులో ఒకపోలీసు శాఖోద్యోగి రాత్రివేళల రిక్షాలులాగేవారిని వికారకర కార్యాలకు వినియోగిస్తున్నాడని ట్రంకురోడ్డు వార్త. పోలీసు శాఖోద్యోగులే ఈపనికి పూనుకుంటే అన్యులవిషయం అనవలె చెప్పవలెనా?

* * *

సింహపురి బ్రాహ్మణసంఘంవారు జిల్లా బ్రాహ్మణమహాసభను ఏప్రెలు 19 తేది జరపాలని ఆహ్వానసంఘాన్ని ఏర్పాటుచేశారు. ఇంగ్లీషువాళ్లు మనదేశాన్ని వైదొలగినతర్వాత స్వతంత్ర భారతపౌరులు 'నైను-రాయి'గా తమనాయకజాడ చేపేందుకు సర్వశక్తుల పోరాటాన్ని మహాసభవారు సాగిస్తారేమో?

* * *

భూలోకంలో ఒక విద్యాశాఖమంత్రి తనకు పంపిన అభినందనాలకు కృతజ్ఞత తెలుపుతూ ఒగ ఆదాయ్యునికి వ్రాసినలేఖకు అఖిలభారత సర్వీసు టిక్కెట్లు ఉపయోగించినాడట. వెనకటికి ఒక కేంద్రప్రభుత్వోద్యోగి వ్యక్తిగతవ్యాపకానికి వాటిని ఉపయోగ పెట్టుకున్నందులకు ఎంత ముప్పువచ్చిందో వీరికి తెలియదుకాబోలు.

## నెల్లూరుకు జైప్రకాశ్ రాక

అఖిలభారత సోషలిస్టునాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ 16 తేది నెల్లూరు వస్తారు. మహాసభ వుంటుంది.

జైప్రకాశ్‌గారికి యిచ్చేవిరాళాలు వ్యక్తిగతంగా యివ్వవద్దనుగాని, కాంగ్రెస్ సంఘాలు సమావేశపరచి యివ్వగూడదని అఖిలభారత కాంగ్రెసధ్యక్షులు కృపలానీగారు చెప్పారు.

## నెల్లూరుముచ్చట్లు కొరవ

నెల్లూరుజిల్లా పోలీసు సూపరెంటెండెంటుగా శా॥ సా॥ పింటోగారిని నియమించారు.

* * *

యునైటెడ్ బస్సర్వీసు 31½ లక్షలకు అమ్మినారట. మహబూబ్‌ఖాన్ సాహెబ్‌కు, సరిహద్దులలో వెంకటగిరికి తమ్ముడుగా కీర్తిగన్న బి. కొన్నిటికి బ్రేకులులేవని, లైట్లులేవని, ఓవర్‌లోడు అసలు బ్రేకులు లైటులేరవని, లైటుదేరినా గమ్యస్థానం చేరవని ప్రయాణీకులందరు గగ్గోలు పెడుతున్నారు. ఇట్టి అధ్వాన్నపు సర్వీసు నడిపేదానికంటే అమ్ముకోవిపోవడమే మంచిది.

* * *

మెట్టరాయాకాలం రైతులు 2 తేదిన మహానంద. రేగారామిరెడ్డిగార్లతోగూడా కలెక్టరును కలుసుకొని, ఆయాప్రాంతాలలోని కరువుపరిస్థితులు చెప్పగా, ఈటిష్టుతొన్నలు తెప్పించి వెంటనే మెట్టరాయాకాలంలో సప్లయి అయ్యేట్లు చేస్తానని, శిస్తువసూళ్ల విషయం వస్తున్నంతమట్టుకు ఆపుచేయించాననియు, కిరోసిన్ విషయంలో వీలున్న సహాయపడతామని చెప్పారు. ప్రత్యేకంగా రాపూరు విషయం శ్రద్ధతో పరిశీలించుటకు పుర్వోగుంటకు పుత్తరువ్విచ్చానని చెప్పారట.

N. V. Rama Naidu,
*Managing Editor.*

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

O. S. No 12 of 47.

కొండ్లపూడి ఆదిశేషారెడ్డి .... వాది
అమ్మూత వెంకటసుబ్రహ్మణ్యంరెడ్డి ప్రతివాది

పైనెంబరు దావాలో ప్రతివాదిటాలూకు షెడ్యూలు దాఖలాఆస్తిని పైనెంబరు డిక్రీదాకీకి తే 28-4-47 ది నెల్లూరుజిల్లాకోర్టువద్ద పబ్లిక్‌యాలం వేయబడును

— ఆస్తిషెడ్యూలు —

నెల్లూరు డి. రి. యిలాకా నెల్లూరు సబ్‌రిజిస్ట్రేషనులో చేరిన నెల్లూరు నవాబుపేటలోని పెట్టసర్వే 172 వ 1-74 ఖున్నూ యిందులోని 20 అంకణముల కట్టుబడి మిద్దెయిల్లున్నూ 2 చేదుడు బావులున్నూ నానాజాతి వృక్షములున్నూ సర్కారుపాట రు 1900-0-0 లు సదరు నవాబుపేటలోని సర్వే 1536/247 దులో 8, 9, 15 ప్లాట్లు షుమారు 150 అంకణముల సర్కారుపాట రు 400-0-0 లు.

కావరం రామారావు, వాదిఅడ్వకేట్.


## ఇంజనులు విక్రయించబడును

క్రాస్లి (Crossly) 22 H. P. (కొత్తది. పాకింగులో వున్నది.

రాబ్సన్ (Robson) షుమారు 18 H. P (పాతది) రన్నింగు కండిషన్‌లో వున్నది.

వివరములకు: వై. వి. నారాయణరావు,
247. పొగతోట, నెల్లూరు



## పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులచేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7-0-0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిష్టు) - సంతపేట నెల్లూరు.






పొగాకు మీపంటలకు అధిక ఆదాయము నొసగూర్చును. కాని ఏటేట పొగాకు నాటడమువల్ల భూమియొక్క లవణసారములు తగ్గిపోయి హీనజాతి మొక్కలు మొలుస్తాయి. అందుచే కోల్పోయిన లవణసారములను తిరిగి ఒనగూర్చుటకై భూమికి డి. సి. ఎమ్. సూపర్ ఫాస్‌ఫేటువేసి వేరులకు బలమునూ విశేష ఆకుల సమృద్ధియూ కలుగజేయుడు.

ధాన్యములు, అవరాలు, వరి, టీ, కాఫీ, రబ్బర్, చెరకు, ఆలుదుంపలు, పండ్లు, కూరలు, పశుగ్రాసములు, దుంపకూరలు పండించే భూములకు డి. సి. ఎమ్. సూపర్‌ఫాస్‌ఫేటు ముఖ్యంగా సిఫారసైనది.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్‌ఫేట్లు

మీ భూమిని అధికసారవంతం చేయుడు.

సూపర్ ఫాస్‌ఫేటును గురించిన వివరాలకు దరఖాస్తు

ఈక్రింది అడ్రసుకు వ్రాయుడు:

డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్స్, పోస్టుబాక్సు నెం. 211 నజాఫగఢ్‌రోడ్డు, ఢిల్లీ.


Printed and Published by N. V. Rama Naidu, at The Zamin Ryot Power Press, Danduvari Street, Nellore. (Andhra)